క్లుప్తంగా

నేడు బీఆర్ఎస్ సమావేశం

రామన్నపేట : ఈ నెల 13న నకిరేకల్‌లో బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం జరుగుతుందని ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి మాజీమంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పులిగిల్ల నాగరాజు, ఉపాధ్యక్షులుగా గోలి నవీన్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా సూరారం నాగయ్య, సూరారం సైదులు, ప్రధాన కార్యదర్శి తాటిపాముల మహేందర్, కోశాధికారి సూరారం నవీన్, సహాయ కార్యదర్శిగా సూరారం అశోక్, ఇన్‌చార్జ్ సూరారం నవీన్, ప్రచార కార్యదర్శి సూరారం అరుణ్, పొట్టిపాక అశోక్, సలహాదారులు సూరారం మహేందర్, బుంగ సైదులు, సభ్యులు సూరారం పరశురాములు, సూరారం రాజు, సూరారం నాగరాజు, లవకుశ, శ్రీకాంత్, ప్రశాంత్, సురేష్, నరసింహ, ఇస్తారి, ధర్మయ్య, నవీన్, గోలి ప్రవీణ్, స్వామి తదితరులు ఎన్నికయ్యారు.

బీజేవైఎం మండల కమిటీ..

సంస్థాన్ నారాయణపురం: బీజేవైఎం మండల కమిటీని శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉష్కాగుల గిరిబాబులు ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా జక్కర్తి గణేష్, గోల్లూరి సాయి, గండూరి అమర్‌నాథ్, మొగుదాల సురేష్, సుర్వి వినయ్, ప్రధాన కార్యదర్శులుగా గూడూరి మంజునాథ్‌రెడ్డి, కట్కూరి శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా నాగరాజు

మోటకొండూర్: బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా కాటేపల్లి గ్రామానికి చెందిన దాసం నాగరాజును శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు తండ కృష్ణగౌడ్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. నియామకానికి సహకరించిన పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా కృష్ణ

రాజాపేట : బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా దూదివెంకటాపురం గ్రామానికి చెందిన మంగ కృష్ణ నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ తన నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకం కోసం కృషిచేసిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోపణలు చేయడం తగదు

చౌటుప్పల్ : మంత్రి, మునుగోడు ఎమ్మెల్యేలపై సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆరోపణలు చేయడం సరికాదని సింగల్ విండో మాజీ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి కాంట్రాక్ట్ పనులు చేయవద్దనే నిబంధనలను తుంగలో తొక్కారన్నారు. గతంలో ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి అక్రమాలకు పాల్పడిన ఆయన నీతి పలుకు పలకడం మానుకోవాలన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రాజీవ్ యూత్ ఆధ్వర్యంలో దివంగత మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ తాటి రామచంద్రం జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. అంతకుముందు రామచంద్రం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ యూత్ అధ్యక్షుడు చెరుకు లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గుండు మల్లయ్య, తాటి వెంకటేశం, ఆకుల ఇంద్రసేనారెడ్డి, మొగుదాల రమేష్, బోయ రాంచంద్రం, తిరుపతి రవీందర్, సుర్వి నర్సింహ, లందగిరి భీమయ్య, కామిశెట్టి భాస్కర్, ఎస్‌కె.జానిబాబు, సందగళ్ల సతీష్, బొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ మండలంలో యువ సమ్మేళనాలు నిర్వహించాలి



మాట్లాడుతున్న పట్నం కపిల్

భువనగిరి : ప్రతి మండల కేంద్రంలో యువ సమ్మేళనాలను నిర్వహించాలని బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో యువ ఓటర్లను కలిసి బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తరుణ్‌రెడ్డి, దిండు భాస్కర్, కుమారస్వామి, మణికంఠ, జయరెడ్డి,గణేష్, సైదులు,పాండు, అమరేందర్, మహేష్, వెంకటేష్, వంశీ పాల్గొన్నారు.

పార్కుల్లో కానరాని పచ్చదనం



ఛత్రపతి శివాజీ పార్కులో కనిపించని పచ్చదనం



నెహ్రూ కెన్నడీ పార్కులో..





నెహ్రూ కెన్నడీ పార్కులో ధ్వంసమైన క్రీడా సామగ్రి, సిమెంటు బల్లాలు

భువనగిరి : పట్టణంలోని పార్కుల్లో పచ్చదనం కరువైంది. ఎటుచూసినా పచ్చని చెట్లు..చూడగానే కాసేపు సేదతీరాలనిపించేలా ఉండాల్సిన పార్కులు నిర్వాహణా లోపం, విధుల్లో బాధ్యతా రాహిత్యం కారణంగా పార్కుల్లో పచ్చదనం లేకుండా పోయింది. వేసవి ప్రారంభం కావడంతో పట్టణంలోని స్థానికులతో పాటు ఉద్యోగులు, చిన్నారులు, రిటైర్డ్ ఉద్యోగులు, వృద్ధులు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందేందుకు సాయంత్రం వేళల్లో పార్కులకు వచ్చే వారికి ఆహ్లాదం అందకపోగా ఎండిన మొక్కలు, చెత్త చెదారం దర్శనమిస్తున్నాయి. కోతుల బెడదతో పార్కులకు రావాలంటనే ప్రజలు జంకుతున్నారు. ఇదిలా ఉండగా.. పార్కులు చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆట సామగ్రి పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఆట సామగ్రి మరమ్మతులకు నోచుకోవడం లేదు. మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ లేక పార్కుల నిర్వహణ అధ్వానంగా మారాయని పలువురు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకుని పార్కుల్లో పచ్చదనం పెంపొందించేందుకు చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆలేరురూరల్ : మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేయనున్న బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మాజీ జిల్లా ఆర్టీ మెంబర్ పంతం కృష్ణ, రచ్చ రామనర్సయ్య, వెంకటేష్, జల్లి నర్సింహులు, పూల శ్రవణ్, కౌన్సిలర్ నర్సింహులు, రామకృష్ణ, సంపత్, భరత్, వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య, బింగి రవి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆలేరులో శనివారం నిర్వహించనున్న బీఆర్ఎస్ నియోజక వర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్ హాజరు కానున్నట్లు తెలిపారు.

పోరాటాలతోనే హక్కులు సాధించుకోవాలి



మాట్లాడుతున్న కాశపాక దయాకర్

యాదగిరిగుట్ట: పోరాటలతోనే హక్కులను సాధించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాశపాక దయాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం డీహెచ్‌పీఎస్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్లుగా మీసాల దాసు, బోద సాయిలు, కోకన్వీనర్ మద్దూరు భాగ్యమ్మ, ఎన్. కిష్టమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహ కారదర్శి పేరబోయిన మహేందర్, రాములు పాల్గొన్నారు.

చేనేత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బూర నర్సయ్యగౌడ్

సంస్థాన్ నారాయణపురం : భువనగిరి ఎంపీగా గెలిపిస్తే చేనేత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మండలంలోని చేనేత కళాకారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు, చేనేత నాయకులు వంగరి రఘు, సూరపల్లి జనార్ధన్, చెరుపల్లి లక్ష్మయ్య, విడం వెంకటేశం, చిలుకూరి శ్రీను, జోహర్, నర్సింహ, నారాయణ, భిక్షపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ

మోటకొండూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఏడీఏ పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని చండేపల్లి గ్రామంలో ఎఫ్‌పీఓ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడా రు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రైతులకు కలగకుండా చూడాలన్నారు. ఆమెతో పాటు మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత, ఏఈఓ దేవరకొండ శివాణి, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలి



వలిగొండ : ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ :ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పంతంగి గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు సీపీఎంకు అండగా నిలిచి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలన్నారు. పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. సమావేశంలో నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, అంతటి అశోక్, గంగదేవి సైదులు, కీసరి నర్సిరెడ్డి, చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, బీమిడి ప్రభాకర్‌రెడ్డి, సుక్క ముత్తమ్మ, నర్సింహ , వసంత, అంజయ్య, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పులిగిళ్లలో, పహిల్వాన్ పురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, సిర్పంగ స్వామీ, దొడ్డి బిక్షపతి,వడ్డమాని వెంకటయ్య,వేముల అమరేందర్ బొడ్డు రాములు వేముల ముత్తయ్య,దొడ్డి యాదగిరి, వేముల నాగరాజు,వడ్డెమాని మధు, మంద విజయ్, వేముల జ్యోతిబసు, బుగ్గ ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇస్కిళ్ల గ్రామంలో శుక్రవారం సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గన్నెబోయిన విజయభాస్కర్, మేడబోయిన శ్రీనివాస్, ఏళ్ల అనుగ్రారెడ్డి, వలమల్ల నర్సింహ, బుట్టి యాదయ్య, పోచబోయిన నర్సింహ, చంద్రమౌళి, సత్యం, మహేష్, భరత్, జంగులు, సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఎం నాయకులు శుక్రవారం మండలంలోని జమీలాపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడి శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, లక్ష్మయ్య, నరసింహ, ఎట్టయ్య, సుధాకర్‌రెడ్డి, లక్ష్మమ్మ, జంగయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, కొండ అశోక్, కూకుంట్ల కృష్ణ, మల్లయ్య, కొండ హైమవతి, కూకుంట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సింగిల్‌విండో చైర్మన్‌కు సన్మానం

చౌటుప్పల్ : ట్రిబ్యునల్ తీర్పుతో సింగిల్‌విండో చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు స్వీకరించిన చింతల దామోదర్ రెడ్డిని శుక్రవారం భవానీ యూత్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, యూత్ అధ్యక్షుడు వరగంటి మహేందర్, నాయకులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఊడుగు మల్లేషం, బొబ్బిళ్ల సుభాష్, చెరుకు శివ, చింతల తిరుమల్‌రెడ్డి, ఊడుగు రమేష్, ఉష్కాగుల శ్రీశైలం, మార్గం శివ ఉన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి

భువనగిరిటౌన్ : ప్రతిఒక్కరికి సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలని సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి ,ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. శనివారం పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలన్నారు.

భూమిని అక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాలి

చౌటుప్పల్ : భూమిని ఆక్రమించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన మునగాల నిర్మల డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీఓ 1148ప్రకారం 1999 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 0.03సెంట్ల భూమిని ఇచ్చిందని తెలిపారు. నా పేరు మీద ఉన్న ఆ భూమిని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకుని దౌర్జన్యానికి పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం నిర్వహించనున్న కాంగ్రెస్ నియోజక వర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి గొల్లగూడెం గ్రామానికి చెందిన బబ్బూరి బాల్‌రాజుగౌడ్ రూ. 50 వేల విరాళాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు కొండం నాగరాజు, నర్సింహులుగౌడ్, జమ్మయ్యగౌడ్, ఆంజనేయులు గౌడ్, హరీష్‌గౌడ్, ఎరుకలస్వామి గౌడ్, బలిశెట్టి గౌడ్, బాల్‌రాజుగౌడ్, బాలయ్యగౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



రాజాపేట : శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు చేస్తున్న భక్తులు



రామన్నపేట : విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవంలో పాల్గొన్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

రాజాపేట : మండల కేంద్రంలోని శివాలయంలో గణపతి, కుమార స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ పూజారి వైరాగ్యం చంద్రశేఖర్ అర్చక బృందం సభ్యులు వేదమంత్రోచ్చరణలో హోమాలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం దాత పిక్క నర్సింగరావు సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి, విగ్రహాల ఏర్పాటుకు సహకరించిన దాతలను ఆలయ కమిటీ తరుపున శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పులిగిల్ల నర్సింహులు, నంగునూరి ప్రభాకర్, కృష్ణమూర్తి, బెజుగం సంతోష్, బెజుగం నాగభూషణం, పిక్క నర్సింగరావు, నెమిల కేదారి, మార్త జగదీశ్వర్, బుడుమ సత్యనారాయణ, బెజుగం శ్రీను, శేఖర్, రాజు, సోమయ్య, నాళ్ల శేఖర్, రాజు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్ర సహిత, అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజ, అవాహిత మండప దేవతా పూజలు, హోమం, జలాధివాసము, మంత్రపుష్పం, మంగళ హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ రవీందర్‌రెడ్డి, కిర్మణయి, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కాటంరాజు, శ్రీనివాస్, శివ, రాములు, సిద్ధాంతి బేతోజు సత్యనారాయణ శాస్త్రి పాల్గొన్నారు.

సిరిపురంలో..

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప కామరాతి దేవాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఒగ్గుపూజారులు గణపతి, నవగ్రహ, జల, ధాన్య, పుష్పాదివాస పూజలను నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో పెద్ద కుర్మ శెల్వోజీ, కమిటీసభ్యులు పాల్గొన్నారు.

దొంగతనాలపై అప్రమత్తత అవసరం



బొమ్మలరామారం : ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి

బొమ్మలరామారం : ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలో శుక్రవారం దొంగతనాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో ఆరుబయట నిద్రించే సమయంలో విలువైన వస్తువులు వెంట ఉంచుకోవద్దన్నారు. అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో యువకులు వలంటీర్ గ్రూపులుగా ఏర్పడి రక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఆత్మకూరు(ఎం): వేసవిలో దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువ ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు, ఏఎస్‌ఐ సైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సుమారు 500 మంది యువకులతో గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాకూబ్ ఖాన్, సైద నాయక్, శ్రీను, అంజనేయులు, శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలోని సహృదయ అనాథాశ్రమంలో శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ జన్మదినం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు చీరిక సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మాటూరి అనిల్ గౌడ్, వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు బబ్బూరి సురేష్ గౌడ్, తోటకూరి వెంకటేష్ యాదవ్, బూర్గు మణికంఠ గౌడ్, మాణిక్యం రెడ్డి, క్యాసాని శ్రీనివాస్, వడ్డెబోయిన వెంకటేష్, శెట్టి వంశీ పాల్గొన్నారు.

ఎయిమ్స్ వద్ద..

బీబీనగర్: బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ఎయిమ్స్ వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందంగౌడ్, స్వామి, సాయి ప్రసాద్, శ్రీశైలం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బల ఇంద్రారెడ్డి, నాయకులు బండారు సత్యానారాయణ, తవిటి రాంరెడ్డి, లోడి వెంకటయ్య, బండారి సాయికిరణ్ తదితరరులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్: పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కొండపై కొలువైన శ్రీ పార్వతీ సమేత పంచముఖ రామలింగేశ్వర స్వామి శివాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, పుణ్యహావాచనం, పంచగవ్యము, గోపూజ, అఖండ దీపారాధన, దీక్షాదరణ, మండపారాధన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌గౌడ్‌కు నివాళి

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గూడ మధుసూదన్ గౌడ్ గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం మధుసూదన్ మృత దేహాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, సూదగాని హరిశంకర్ గౌడ్‌లు నివాళులర్పించారు. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, నాయకులు డి.కృష్ణారెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, రాజరత్నం, ఇమ్మడి దశరథ గుప్తా, మండల కోఆప్షన్ సభ్యుడు షర్ఫోద్దీన్, పాండరి, ఎండీ ఖలీల్, సైదులు, గూడ రవి, బత్తిని రవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ విజయ

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం, జామచెట్లబావిలో ఈ నెల 13 నుంచి 17 వరకు నిర్వహించనున్న హనుమంతు సమేత జయస్తంభ శిఖర ప్రతిష్ఠ సీతారామ కల్యాణ ఉత్సవానికి సంబంధించిన కర పత్రాన్ని శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ ఆవిష్కరించారు. 13న సీతారామలక్ష్మణ హనుమ దేవుళ్ల విగ్రహాల ఊరేగింపు, 14న యాగశాల ప్రవేశం, హోమాలు, 15న సీతారామలక్ష్మణ హనుమ జయస్తంభ విగ్రహాల ప్రతిష్ఠాపన, 17న సీతారాముల వారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు మందుల సామేల్, బీర్ల అయిలయ్య, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణమహోత్సవ కరపత్రం..

చౌటుప్పల్ : ఈ నెల 17న నిర్వహించనున్న శ్రీసీతారాముల కల్యాణమహోత్సవానికి సంబంధించిన పోస్టర్లను శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, పోలోజు శ్రీలతశ్రీనివాస్, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహ, ఆలయ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బడుగు మాణిక్యం, దాచేపల్లి ప్రకాష్, గుజ్జుల సురేందర్‌రెడిడ, మంచికంటి భాస్కర్, బొబ్బిళ్ల శ్రీరాములు, ఎంఎస్‌గౌడ్, మల్లేష్, నల్ల పర్వతాలు, దాడి సురేందర్‌రెడ్డి, వెంకటేశం, మొగుదాల రమేష్, నర్సింహ, తిరుమల్‌రెడ్డి, బాలకృష్ణ, పరమేష్, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కల్గించొద్దు

మోటకొండూర్: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కల్గించొద్దని పలువురు రైతులు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ హమాలీలు యూనియన్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. హమాలీ కూలీలు అధిక రేటు చెల్లించాలని డిమాండ్ చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో రేగు చంద్రశేఖర్, ఎగ్గిడి బాలయ్య, భూమండ్ల మహేష్, నాగరాజు, రేగు చంద్రయ్య, వీరమల్లేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.